క్లుప్తంగా

సుదర్శనేష్టి పూజలు ప్రారంభం



పుణ్యాహవచన పరిషత్ జరిపిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న కోదండ రామాలయంలో మూడురోజుల పాటు జరగనున్న అష్టోత్తర శత కలశస్నపన సుదర్శనేష్టి సహిత కల్యాణోత్సవం సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమైంది. పాంచరాత్రాగమ ప్రతిష్టాపనాచార్యులు చామర్తి శ్రీనివాచార్యులు ఆచార్యత్వంలో ప్రధాన అర్చకులు బంకుపల్లి శేషాచార్యుల ఆధ్వర్యంలో నిత్య తిరువారాధన, మంగళాశాసనం, విశ్వక్సేనపూజ, భగవత్ పుణ్యాహవచనం పరిషత్, రుత్విక్ వరుణం, రక్షాసూత్రధారణ, మండల మండప ఆవాహన, అగ్నిప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కోదండ రామ భక్తబృందం, ఆలయ ఈవో గురునాథ రావు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి



మాట్లాడుతున్న జగన్మోహన్‌రావు

జి.సిగడాం: రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకురావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు పిలుపునిచ్చారు. పెంట గ్రామంలో రక్తదానంపై యువతకు సోమవారం అవగాహన కల్పించారు. 18 నుంచి 65 ఏళ్లు వరకు రక్త దానం చేయవచ్చన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపడవచ్చన్నారు. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో రెడ్ క్రాస్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు, జాతీయ అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమృత ఆహారం పంపిణీ



గర్భిణులకు ఆహారం అందజేస్తున్న సత్య సాయి సేవా సంస్థ ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు, పలు టెస్టులు నిర్వహించి మందులు అందజేశారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఆస్పత్రి ప్రసవాలపై అవగాహన కల్పించారు. సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యలో గర్భిణులకు అమృత ఆహారాన్ని అందజేశారు. వైద్యాధికారులు ప్రియదర్శిని, ఉషశ్రీ వైద్య పరీక్షలు నిర్వహించారు. సత్య సాయి ప్రతినిధులు సుధాకర్, ఫల్గుణరావు, రామారావు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి



ముద్దాడలో పార్టీ క్యాడర్‌తో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం యూనిట్‌గా గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు ఎన్నికలకు సిద్ధం కావాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మేం సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా ముద్దాడ, సంతసీతారాంపురం, తోటపాలెం, కొంగరాం గ్రామాల్లో సోమవారం సమీక్షలు నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, పార్టీ కార్యాలయం ఇన్‌చార్జ్ రళీధర్‌బాబా, దుంప చిన్నారెడ్డి, గుండ రవి, బెండు రామారావు, క్లోపల్లి తిరుపతిరావు, మంత్రి కిశోర్ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



పరీక్షల సామగ్రి అందజేస్తున్న సూర శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు సూర శ్రీనివాసరావు సోమవారం పరీక్ష సామగ్రి అందజేశారు. మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ అందజేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



బొంతలకోడూరులో వంతెన నిర్మాణానికి శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చారని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బొంతలకోడూరు గ్రామంలో నాడు–నేడు నిధులు రూ.13.50 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, ఉపాధి నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను సోమవారం ప్రారంభించారు. పీఎంజీఎస్‌వై ఫేజ్–3 నిధులు రూ.4.25 కోట్లతో నిర్మించనున్న ఊట గడ్డ వంతెన పనులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన భవనాలు, రోడ్లు, డ్రైనేజ్‌లు నిర్మించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలన్నా, గ్రామాలు ప్రగతి సాధించాలన్నా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ముద్దాడ శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జ్ మూగి శ్రీరాములు, పార్టీ కార్యాలయ ఇన్‌చార్జ్ మాడుగుల మురళీధర్‌బాబా, బొంతలకోడూరు సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ మాడుగుల జగదీష్, పార్టీ నాయకులు కొత్తకోట సూర్యారావు, గుండ భాగ్యశ్రీ, పీఆర్ ప్రాజెక్ట్ డీఈ ధర్మారావు, ఏఈ హేమలత, పీఆర్ డీఈ సీతంనాయుడు, ఏఈ సూర్యచంద్ర, ఉపాధి హామీ ఏపీఓ శోభాదేవి పాల్గొన్నారు.

తారు రోడ్డు ప్రారంభం



తారు రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెలే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: అజ్జరాం నుంచి గొల్లపేట వరకు రూ.65 లక్షలతో నిర్మాణం చేపట్టిన తారు రోడ్డును ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోర శ్రవంతి, ఎంపీటీసీ బోర గోవింద్, నాయకులు బోర సాయిరాం రెడ్డి, బోర అసిరినాయుడు పాల్గొన్నారు.

మహిళల జీవితాల్లో వెలుగులు

- విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



చెక్కు అందజేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



చేయూత సంబరాల్లో పాల్గొన్న మహిళలు

ఎచ్చెర్ల: వైఎస్సార్ చేయూత పథకం మహిళల జీవితాల్లో వెలుగులు నింపిందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం సుభద్రాపురం జంక్షన్ వద్ద వైఎస్సార్ చేయూత నాల్గో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ లావేరు మండలంలో 4,994 మంది మహిళలకు ఈ పథకం ద్వారా నాలుగు విడతల్లో రూ.9.30 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. మహిళల సమగ్రాభివృద్ధికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు వారికి ప్రతిఏటా రూ.18,750 చొప్పున అదించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం ఇష్టం లేని టీడీపీ అధినేత చంద్రబాబు పలుమార్లు కోర్టుకు వెళ్లారని, పేదలకు మంచి చేయడం టీడీపీకి ఇష్టం ఉండదన్నారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ అన్నీ ఫ్రీ అంటూ మోసం చేయడానికి వస్తున్నారన్నారు. ప్రజలు చంద్రబాబు మాయమాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో లావేరు ఎంపీపీ లుట్ట అమ్మాజీ, రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీనివాసరావు, అలుపన రమణమ్మ, పీఏసీఎస్ చైర్మన్‌లు బూరాడ చిన్నారావు, సనపల నారాయణరావు, రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, పార్టీ నాయకులు గొర్లె అప్పలనాయుడు, దాశెట్టి తిరుపతిరావు, ఛాంద్ బాష, జగ్గురోతు తవిటినాయుడు, ఈటీపీఆర్ట్ ప్రభాకరరావు, వెలుగు ఏపీ రవికుమార్, ఏపీఎం మాధవీలత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీదే అంతిమ విజయం

- మంత్రి ధర్మాన ప్రసాధరావు



చేనేత కార్మికులతో మంత్రి ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే అంతిమ విజయమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బాపట్లలో ఈ నెల పదో తేదీన జరిగిన సిద్ధం సభకు 15 లక్షలకు పైగా జనాభా హాజరు కావడమే విజయానికి నిదర్శనమన్నారు. పెదపాడులోని తన క్యాంప్ కార్యాలయంలో చేనేత కార్మికులతో సోమవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంచి పాలన అందించాలదే సదుద్దేశంతోనే పాలకపక్షాలు, అందరి అభ్యున్నత కోరే ప్రభుత్వాలు మన జీవితాలను తీర్చిదిద్దాయన్నారు. యాంత్రీకరణ పెరగడంతో చేతి వృత్తులు మరుగున పడ్డాయని, అలాంటి వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చేనేత కుటుంబాలకు నేతన్ననేస్తం పేరిట ఏటా రూ.24,500 అందిస్తున్నామని గుర్తు చేశారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే వైఎస్సార్‌సీపీని గెలుపించుకోవాలన్నారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు ఉన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో 89 మంది ఎంపిక



ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులతో కళాశాల ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: డిగ్రీ విద్యతో కొలువులకు సరైన వేదికగా కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నిలుస్తుందని ఆ విద్యాసంస్థల జిల్లా డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో యూలెర్న్ సంస్థకు కళాశాల నుంచి 89 విద్యార్థినులు ఎంపికయ్యారు. ఒక్కొక్కరు రూ. 5.2 లక్షల వార్షిక వేతనంతో కొలువులు సాధించిన వారిని సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ కె.శివశంకర్‌తో కలిసి అభినందించారు. విద్యార్థినులను సాఫ్ట్‌వేర్ రంగాలకు ఉపయుక్తమయ్యేలా కోడింగ్, డీకోండింగ్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు సమాయత్తం చేస్తున్నట్టు చక్రవర్తి, శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో ఎల్.ప్రసాదరావు, డి.దామోదరరావు, రమ్య పాల్గొన్నారు.

మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం



పాలఖండ్యాంలో బూత్ కమిటీ సభ్యులతో మండల నాయకులు

జి.సిగడాం: మండలంలోని టి.డి.వలస, పాలఖండ్యాం గ్రామాల్లో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసేందుకు కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, ఉప సర్పంచ్ ఇజ్జి గోవిందరావు, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

డోలోత్సవానికి మంత్రి ధర్మానకు ఆహ్వానం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన తదితరులు

శ్రీకాకుళం రూరల్: శ్రీకూర్మం దేవస్థానంలో జరగనున్న డోలోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో ఆలయ పాలకమండలి సభ్యులు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకూ డోలత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో జి.గుర్నాథరావు తెలిపారు. ఆలయ అర్చకులు సాతారామచార్యులు, గార ఎంపీపీ గొండు రఘురామ్, ఆలయ పాలకమండలి సభ్యులు డబ్బీరు వాసుదేవరావు, బరాటం నాగేశ్వరరావు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: బలగ ప్రాంతానికి చెందిన కొమరపూరి జానకీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 45 మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో జానకీకి అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో సత్ఫలితాలు

గార: రానున్న కాలంలో ప్రకృతి వ్యవసాయమే శ్రీరామరక్షగా మారుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో మానవాళికి అవసరమని రాష్ట్ర అగ్రిమిషన్ మెంబర్, ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ గ్రామంలోని ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్లాస్టిక్ డ్రమ్ములను ఆయన పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానికి అవసరమైన కషాయములు, గణజీవామృతాలు వంటివి పొలం వద్ద తయారు చేసుకోవడానిక డ్రమ్ములు ఉపయోగపడతాయన్నారు.

బీఆర్‌ఏయూలో నియామకాలు రద్దు చేయాలని మంత్రికి వినతి



మంత్రి ధర్మానకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్:

ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో అడ్డగోలు నియమకాలు వెంటనే రద్దు చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు మంత్రి ధర్మాన ప్రసాదరావును తన క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అర్హత లేని చాలామంది తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు సంపాదించారని వివరించారు. మంత్రిని కలిసిన వారిలో దళిత సంఘాల నేతలు కల్లేపల్లి రామ్‌గోపాల్, కుల నిర్మాణ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క క్రిష్ణయ్య, దుర్గాసీ గణేష్ ఉన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర కౌలు సంఘం కార్యదర్శి హరిబాబు

జి.సిగడాం: కౌలు రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర కౌలు రైతుల సంఘం కార్యదర్శి హరిబాబు కోరారు. మండలంలోని సేతుభీమవరం, నిద్దాం గ్రామాల్లో సోమవారం పర్యటించారు. సేతుభీమవరంలో సుమారుగా 650 ఎకరాల ఇనాం భూములు ఉన్నాయని, వీటిని సర్వే చేసి కౌలు రైతులకు అందజేయాలన్నారు. నిద్దాంలో 360 ఎకరాల దేవుడు భూములున్నాయని వీటిని నిరుపేద రైతులకు అందించాలన్నారు. ఏపీ కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సైన్స్‌తో ఉజ్వల భవిత



చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీఈఓ వెంకటేశ్వరరావు

రణస్థలం: సైన్స్‌తో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని డీఈఓ కె.వెంకటేశ్వరరావు అన్నారు. కోష్టలోని శ్రీనారాయణ స్కూల్లో సోమవారం సైన్స్ ఎక్స్‌పో–2024ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంఈఓ త్రినాథరావు, స్కూల్ డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి, కరస్పాండెంట్ కెల్ల గోవింద, ప్రిన్సిపాల్ గౌరునాయుడు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సాయికుమార్

రణస్థలం: కోటపాలెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు జోగ శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ సోమవారం ప్రారంభించారు. వేసవిలో ప్రతీ బస్ షెల్టర్, ప్రయాణికులు, ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీటిని అందించాలన్నారు. మైలపల్లి కామరాజు, జేసీఎస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొర్లె తిరుపతినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు సుంకరి కిశోర్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి యోగా తరగతులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ రవిశంకర్ రూపొందించిన హ్యాపీనెస్– సుదర్శక్రియ తరగతులు మంగళవారం నుంచి ఆరు రోజుల నిర్వహిస్తున్నట్లు టీచర్ రేణుక, ఉమలు ఒక ప్రకటనలో తెలిపారు. యోగాసనాలతో పాటు, ప్రాణాయామం, సుదర్శన్ క్రియను నేర్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు 94924 21401, 89854 86148 నంబర్లను సంప్రదించాలి.

నేడు గారలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం

గార: మండల కేంద్రంలోని వైఎస్సార్ జంక్షన్‌లో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు పార్టీ కన్వీనర్ పీస గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ విగ్రహం వద్ద ఆవిర్భావ వేడుకలతో పాటు సమావేశం ఉంటుందని, ప్రజాప్రతినిధులు, యువజన, రైతు, శ్రామిక విభాగాల నాయకులు పాల్గొనాలని కోరారు.

‘నీలం జూట్’ లాకౌట్ ఎత్తివేయాలి



కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న కార్మికులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: నీలం జూట్ మిల్లు లాకౌట్‌ను ఎత్తివేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరారు. లాకౌట్‌ను ఎత్తివేయాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఇఫ్టూ అధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, ఐఎఫ్‌టీ జిల్లా కమిటీ సభ్యురాలు సవలాపుర కృష్ణవేణి మాట్లాడుతూ.. మిల్లు యాజమాన్యం ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా లాకౌట్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. యాజమాన్యం చర్యతో వందలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. 30 ఏళ్లుగా లాభాల్లో ఉన్న మిల్లు ఇప్పుడు నష్టాల్లో ఉందంటే ఎవరూ నమ్మేస్థితిలో లేరన్నారు. కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, లాకౌట్ ఎత్తివేయాలని కోరారు. కార్మిక సంఘాల ప్రతినిధులు గుర్రం జయరాం, చిపుర శ్రీను, దివ్వన రాజారావు, నడగాన శ్రీను, నక్క అప్పారావు, కుంచలా నర్సింగరావు, మరెళ్ల రాజారావు, కూతి గణపతి ఉన్నారు.

ప్రజల వద్దకే పాలన

- పలు ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



లోపెంటలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాలను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. గోవిందపురంలో ఉపాధి నిధులు రూ.25 లక్షలతో సచివాలయం భవనం, లోపెంటలో ఉపాధి నిధులు రూ. 21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, బుడతవలసలో ఉపాధి నిధులు రూ.21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోనే అన్ని రకాల ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చామన్నారు. ఎంపీపీ లుట్ట అమ్మాజమ్మ, రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ పార్కు అభివృద్ధికి శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని ఏపీహెచ్‌బీ కాలనీలో ఉన్న కార్గిల్ పార్కును రూ. 40 లక్షలతో అభివృద్ధి చేయనున్నారు. అభివృద్ధి పనులకు మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం శంకుస్థాపన చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి అన్ని హంగులతో పార్కును తయారు చేయాలని, నిరంతరం అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనుల్లో నాణ్యతప్రమాణాలు పాటించకుంటే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా, అంధవరపు రమేష్ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పరిమల

ఎచ్చెర్ల క్యాంపస్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సతీమణి పరిమల ప్రజలను కోరారు. తమ్మినాయుడుపేట గ్రామంలో సోమవారం లలితా త్రిపుర సుందరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ కన్వీనర్ ముద్దాడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, సర్పంచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నడకతోనే ఆరోగ్యం

శ్రీకాకుళం అర్బన్: నడక, యోగాతోనే ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందని వాకర్స్ క్లబ్ గవర్నర్ పీజీ గుప్తా, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపక అధ్యక్షులు హారిక ప్రసాద్ అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నూతనంగా స్టార్ వనిత వాకర్స్ క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించి మాట్లాడారు.